ప్రశ్నల తప్పొప్పులపై నిపుణుల కమిటీ

- కమిటీలో ఉస్మానియా వర్సిటీ ప్రొఫెసర్లు
- నాలుగు వారాల్లోగా ప్రక్రియ పూర్తి కావాలి
- కానిస్టేబుల్ పోస్టుల కేసులో హైకోర్టు తీర్పు
- సింగిల్ జడ్జి తీర్పును సవరించిన డీబీ

హైదరాబాద్, జనవరి 4, (నమస్తే తెలంగాణ): సివిల్ కానిస్టేబుల్ పోస్టులకు నిర్వహించిన రాత పరీక్షలో 4 ప్రశ్నలను తొలగించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం (డీబీ) సవరించింది. దీనిపై ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన నిపుణులతో ఓ కమిటీని ఏర్పాటుచేయాలని సూచించింది. ప్రశ్న పత్రాల్లో తెలుగు అనువాదం లేని నాలుగు ప్రశ్నలతోపాటు సందేహాలున్న మరో తొమ్మిది ప్రశ్నలను నిపుణుల కమిటీకి నివేదించాలని ఆదేశించింది. ఆ కమిటీలో జేఎన్‌టీయూ ప్రొఫెసర్లకు చోటు కల్పించకూడదని షరతు విధించింది. ఆ కమిటీ 13 ప్రశ్నలను పరిశీలించి తుదినిర్ణయం తీసుకోవాలని, ఈ ప్రక్రియ నాలుగు వారాల్లో పూర్తిచేయాలని ఆదేశించింది. నిపుణుల కమిటీ వెల్లడించే నిర్ణయానికి పిటిషనర్లు, పోలీసు నియామక మండలి కట్టుబడి ఉండాలని స్పష్టంచేసింది. ఈ మేరకు ద్విసభ్య ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీచేసింది.

సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి, ఎంపికైన అభ్యర్థులు వేర్వేరుగా అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ అభినందకుమార్ షావిలి, జస్టిస్ నామవరపు రాజేశ్వరరావుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ప్రశ్నపత్రంలో తొలగించిన ప్రశ్నలపై సింగిల్ జడ్జి నిర్ణయం తీసుకోకుండా నిపుణుల కమిటీకి నివేదించి ఉండాల్సిందని, ఆ కమిటీ సిఫార్సుల మేరకు నిర్ణయం తీసుకొని ఉంటే బాగుండేదని ధర్మాసనం అభిప్రాయపడింది. సుమారు 4,965 సివిల్ కానిస్టేబుళ్ల పోస్టుల నియామకం కోసం రాష్ట్ర పోలీసు నియామక మండలి 2022 ఏప్రిల్ 25న నోటిఫికేషన్ జారీచేసింది. అదే ఏడాది ఆగస్టు 30న రాత పరీక్షలు నిర్వహించింది. అభ్యర్థులకు ఇచ్చిన ప్రశ్నపత్రంలో ప్రశ్నలను తెలుగులో అనువాదం చేయకపోవడంతో పాటు తప్పుగా ఉన్నాయని, వాటిని తొలగించాలని వినతి పత్రం సమర్పించినా పట్టించుకోలేదని ఆరోపిస్తూ పలువురు అభ్యర్థులు విడివిడిగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి నాలుగు ప్రశ్నలను తొలగించాలంటూ గత ఏడాది అక్టోబర్‌లో ఆదేశించారు.

సింగిల్ జడ్జి తీర్పు..

'ప్రశ్నపత్రంలోని 122, 130, 144 ప్రశ్నలను తొలగించాలి. 122వ ప్రశ్నల్లో 'జతపరచుము' అంటూ ఇచ్చిన ప్రశ్నలో రాళ్లలో రకాలు, అవి ఏర్పడే విధానం గురించి తెలుగులో అనువాదం చేసి ఇచ్చే అవకాశం ఉన్నా ఇవ్వలేదు. 130వ ప్రశ్నలో పత్తి నుంచి గింజలు వేరు చేయడం, ఏకడం వంటి తెలుగు పదాలున్నా ఇంగ్లిషులో స్పిన్నింగ్, గిన్నింగ్, వీవింగ్, సెట్టింగ్ అని ఇచ్చారు. భావోద్వేగాలు, నైపుణ్యాలకు సంబంధించిన 144వ ప్రశ్నలో కూడా తెలుగు అనువాదం ఇవ్వలేదు. 57వ ప్రశ్నలో అచ్చు తప్పుదొర్లింది. ఒక ప్రశ్నలో పారాదీప్ పోర్టు అథారిటీకి బదులు ప్రదీప్ పోర్టు అథారిటీ.. అని ఇచ్చారు. ప్రశ్నపత్రం రూపకల్పనలో పోలీస్ నియామక మండలి తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. కాబట్టి తెలుగు అనువాదం లేని మూడు ప్రశ్నలను, తప్పుగా ఉన్న ప్రశ్నను తొలగించి మూల్యాంకనం చేయాలి' అని గత ఏడాది అక్టోబర్ 9న సింగిల్ జడ్జి తీర్పు వెలువరించారు.

అప్పీళ్లపై వాదనలు-ఉత్తర్వులు

అభ్యంతరాలు వ్యక్తమైన ప్రశ్నలను నిపుణుల కమిటీకి నివేదించామని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. జేఎన్‌టీయూ ప్రొఫెసర్లతో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ సిఫారసులకు అనుగుణంగా చేశామని తెలిపింది. దీనిపై అభ్యర్థుల తరపు న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ప్రశ్నపత్రం రూపొందించిన జెఎన్టీయూ ప్రొఫెసర్లతోనే కమిటీ ఏర్పాటు చేయడం చెల్లదని అన్నారు. పొరపాట్లు చేసిన యూనివర్సిటీ ప్రొఫెసర్ల కమిటీ చేసిన సిఫారసులను ఆమోదించరాదని అన్నారు. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లతో స్వతంత్ర నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని, జేఎన్‌టీయూ ప్రొఫెసర్లకు ఆ కమిటీలో చోటు కల్పించరాదని ఉత్తర్వులు జారీచేసింది. నిపుణుల కమిటీ సిఫార్సులకు ఇరుపక్షాలు కట్టుబడి ఉండాలని తెలిపింది. కమిటీ ఏర్పాటుకు పోలీసు నియామక మండలి చర్యలు తీసుకోవాలని, ఈ ప్రక్రియ నాలుగు వారాల్లోగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేసింది.

ఎల్వీపీఈఐ వైద్యుడికి 'జేసీ బోస్' ఫెలోషిప్

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖాన క్లినిషియన్ సైంటిస్ట్ జావేద్‌అలీ అరుదైన 'జేసీ బోస్' ఫెలోషిప్‌ను సొంతం చేసుకొన్నారు. నేత్ర వైద్యంలోని డాక్రియాలజీలో డాక్టర్ జావేద్ అలీ ఎనలేని సేవలు అందించారు. ఇందుకుగాను కేంద్రప్రభుత్వ సంస్థ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రిసెర్చ్ బోర్డ్ (ఎస్ఈఆర్‌బీ) ఆయనకు 'జగదీశ్ చంద్రబోస్' పేరిట ఫెలోషిప్‌ను అందజేసింది. ఇక జావేద్ తన పరిశోధనలకు ప్రతి నెల రూ.25వేల చొప్పున ఐదేండ్లపాటు రూ.15లక్షల రిసెర్చ్ గ్రాంట్‌ను అందుకోనున్నారు.

పీడీఎస్‌లో సంస్కరణల అమలుకు కమిటీ

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)లో సంస్కరణల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించింది. సీఎస్ చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో సీసీఎస్ కార్యదర్శి, ఐటీ శాఖ కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, ఎన్ఐసీ అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. ఈ మేరకు కమిటీని నియమిస్తూ పౌరసరఫరాల శాఖ వైస్ చైర్మన్ అండ్ ఎండీ డీఎస్ చౌహాన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సాంకేతికతను వినియోగించి పీడీఎస్‌లో సంస్కరణలు తీసుకొచ్చేందుకు స్మార్ట్-పీడీఎస్ కార్యక్రమాన్ని 2026లోపు అమలు చేయాలని కేంద్రం నిబంధన విధించింది. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమం అమలుకు ప్రభుత్వం కమిటీని నియమించింది.

విద్యారంగంలో సంస్కరణలు అవసరం

- విద్యా పరిశోధన, శిక్షణ సంస్థల్లో మార్పులు తేవాలి
- సమీక్షలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): విద్యారంగంలో సంస్కరణలు అవసరమని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షాసమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యా పరిశోధన, శిక్షణ సంస్థల్లో మార్పులు తేవాలని, వీటిల్లో ఉన్నత స్థాయి ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా సంస్థను మంచి శిక్షణ, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని చెప్పారు. ఉపాధ్యాయులకు విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలు ఉండాలని సూచించారు. విద్యా పరిశోధన శిక్షణ సంస్థను విద్యా అవసరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. అనంతరం సంస్థ కార్యాలయాన్ని, వివిధ అనుబంధ విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తగు సూచనలు చేశారు. సమావేశంలో టీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ఓపెన్ స్కూల్స్, ఆర్‌జేడీ స్కూల్ ఎడ్యుకేషన్, గ్రంథాలయ శాఖ, ఎస్సీఈఆర్టీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్, ఎంబీఏ పార్ట్‌టైం పీజీ కోర్సులు

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 4 (నమస్తే తెలంగాణ) : 2023-24 విద్యా సంవత్సరంలో పార్ట్‌టైమ్ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులో ప్రవేశాలకు గురువారం జేఎన్టీయూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇంజినీరింగ్, టెక్నాలజీ, ఎంబీఏ కోర్సులో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 20వరకు దరఖాస్తు చేసుకోవాలని వర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ధర రూ.3వేలుగా నిర్ణయించామని, ప్రవేశ పరీక్ష తేదీలు ఇంకా ఖరారు కాలేదని పేర్కొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి, జనవరి4 : కార్మికులు తమ పిల్లల ఉపకార వేతనాల కోసం ఫిబ్రవరి 15లోపు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కార్మిక శాఖ సహాయ అధికారులు బీబీఎస్ స్వామి, ఎ సత్యనారాయణ రెడ్డి, ఎస్ వెంకటరమణ తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరానికి ప్రతిభ కనబరిచిన పిల్లలకు ఉపకార వేతనాలను అందిస్తామని పేర్కొన్నారు. 10వ తరగతి, ఐటీఐలలో ఉత్తీర్ణులైన వారికి రూ.1,000, పాలిటెక్నిక్‌కు రూ.1,500, ఇంజినీరింగ్, మెడిసిన్, లా, బీఎస్సీ, బీసీఏ, ఎంసీఏ, బీ ఫార్మసీ పూర్తి చేసిన వారికి రూ.2 వేలు అందజేస్తామని వివరించారు.

గ్రూప్స్‌పై ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, జనవరి4 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గ్రూప్ 1,2,3,4 ఫౌండేషన్ కోర్సుల ఉచిత శిక్షణకు ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈ నెల 8 నుంచి 20లోపు దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డీ శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ వార్షికాదాయం రూ.5లక్షలు మించని అభ్యర్థులు అర్హులని, డిగ్రీ మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందని వెల్లడించారు. వివరాలకు 040 24071178, 27077929 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ప్రేరణకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ప్రేరణ కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కేంద్ర విద్యాశాఖ గురువారం తెలిపింది. దీనికి దేశవ్యాప్తంగా 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. ఎంపికైన విద్యార్థులకు వారం పాటు రెసిడెన్షియల్ ప్రోగ్రాం ఉంటుందని తెలిపింది. దేశవ్యాప్తంగా 10 మంది బాలురు, 10 మంది బాలికలు.. మొత్తం 20 మందిని ఎంపిక చేయనున్నట్టు వెల్లడించింది. వివరాలకు prerana.education.gov.in లో సంప్రదించాలని సూచించింది.

ఇంటర్ పరీక్షలకు ప్రత్యేక కమిటీలు

- జిల్లాల నుంచి ప్రతిపాదనలు పంపాలని ఇంటర్ బోర్డు ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 33 జిల్లాల్లో కమిటీలు ఏర్పాటు చేయబోతున్నది. జిల్లాల నుంచి 12 మందితో ప్రతిపాదనలు పంపాలని విద్యాశాఖను ఇంటర్ బోర్డు ఆదేశించింది. కమిటీ కోసం ఆరుగురు సీనియర్ మోస్ట్ క్యాడర్, ఆరుగురు జూనియర్ లెక్చర్ క్యాడర్(సీనియర్ మోస్ట్) ఆధికారుల పేర్లను ప్రతిపాదించాలని పేర్కొన్నది. కమిటీ కోసం సిఫారసు చేసే అధికారుల వివరాలను సమగ్రంగా పంపాలని సూచించింది. అధికారి పేరు, క్యాడర్, కాలేజీ పేరు, అనుభవం, రిటైర్మెంట్ సమయం, డీఈసీ మెంబర్‌గా ఎన్నిసార్లు పనిచేశారు. సిఫారసు చేసేవారు(డీఐఈవో/ఆర్‌జేడీ) తదితర వివరాలు స్పష్టంగా ఉండాలని తెలిపింది.

తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 150 /-తో మాత్రమే
సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 150/-తో మాత్రమే
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఎఎంబి - గచ్చిబౌలి 10.35, 1.10,4.30,7.10,10.40
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
లక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.159.30PM
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
ఏషియన్ లక్ష్మీకళ- మూసాపేట్ 11.30,2.50,6.30,9.45
తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 175/- 250/-తో మాత్రమే
ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.50,2.30,5.35,8.15,11.15
మంత్రామాల్ - అత్తాపూర్ 10.20,1.15,4.30,10.55
ఎఎఎ - అమీర్‌పేట్ 10.40,1.05,4.05,7.50,10.45
ఆర్.కె - బంజారాహిల్స్ 12.50,7.35,10.45PM
సుధ - శాలిబండ 3.55,11.00PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.55,1.35,4.45,7.34,10.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.50,7.00,10.10PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.50,7.30,10.30PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 11.00,1.40,4.35,7.30,10.25
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15,6.30,10.30PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.25,3.30,6.35,9.40
ఎం.జె.ఆర్ - నారపల్లి 11.00,1.40,4.35,7.30,10.30
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.25,1.05,7.40,10.50
ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ 12.30,10.20PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,1.45,4.45,7.45,10.45
గలేరియా - పంజాగుట్ట 1.20,7.00,10.10PM
సత్వనెక్లిస్ - కవాడిగూడ 12.45,3.50,7.00,10.00
ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.35,4.20,7.35,10.20
పీవిఆర్ - ఎర్రమంజిల్ 12.30,7.40,10.50PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 12.30,3.40,6.45,9.50
సినీప్లానెట్ - కొంపల్లి 10.55,1.30,4.25,7.30,10.25
పీవిఆర్ - మూసారంబాగ్ 4.15,7.40,10.50PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 12.30,3.45,10.40PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 2.10,7.45,10.35PM
ప్రెస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.10,1.10,7.40PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 1.00,4.00,10.50PM
టివోలి - సికింద్రాబాద్ 10.30,1.50,4.50,7.50,10.45
ఐకాన్ - హైటెక్ సిటీ 12.25,7.00,10.10PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 1.00,4.00,10.50PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.05,7.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.20,4.20,7.40PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.30
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 11.50,7.00,10.10PM
లక్ష్మీసరసింహా - మియాపూర్ 1.20,7.50,10.40PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
మంజీర మాల్ - కూకట్‌పల్లి 10.20,4.15,11.00PM
ఎఎంఆర్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,11.30
జెపి ఎ/సి - చందానగర్ 10.50,1.40,4.35,7.30,10.35
CCPL - మల్కాజ్‌గిరి 10.00,1.00,7.50PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.00,1.30,4.30,7.30,10.30
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,4.30,11.10PM
తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 150/-తో మాత్రమే
వెంకటరమణ/పద్మావతి - కాచిగూడ 11.30,6.15PM
సూపర్ 70 - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
తాళ్ళూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ 70 - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
ఏషియన్ జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి ఎ/సి- కీసర 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి- తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
మెట్రో ఎ/సి - బహదూర్‌పుర 11.302.30,6.30,9.30
మహేశ్వరి ఎ/సి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00,9.00PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్‌టీఆర్‌గార్డెన్స్ 11.00,11.05
సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.10PM
టివోలి ఎ/సి- సికింద్రాబాద్ 10.00,4.10,10.50
మూసాపేట్ 6.15PM
మంజీర - కూకట్‌పల్లి 3.40PM
జెపి - చందానగర్ 1.20PM
మమత 70 - కరీంనగర్ , శాంతి 70 - కామారెడ్డి, ఎవిడి తిరుమల 70 - మహబూబ్‌నగర్, శ్రీనివాస 70 - వనపర్తి
హిందీ వెర్షన్
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
యాకుత్ మహల్ - యాకుత్‌పురా 11.30,3.00,6.30,9.45
ప్రసాద్ - ఎన్‌టీఆర్‌గార్డెన్స్ 11.00,11.05PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 6.00PM
ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 11.00PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.55PM
సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.50PM
ఎం.పి. ఎ/సి - కాచిగూడ 6.20PM
ఇన్‌ఆర్బిట్ ఎ/సి - మాదాపూర్ 10.15PM
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 5.40PM
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 3.40PM
అశోక మాల్ - వై.జంక్షన్ 6.50PM
గలేలియా - పంజాగుట్ట 4.30PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.20PM
పీవిఆర్ ఎ/సి - ఎర్రమంజిల్ 10.15PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.20PM
పీవిఆర్ ఎ/సి - మూసారంబాగ్ 10.50PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20PM
ప్రెస్టిన్ ప్రైమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.40PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50PM
ఐకాన్ ఎ/సి- హైటెక్ సిటీ 10.50PM
లక్ష్మీసరసింహా - మియాపూర్ 10.50PM
ATRIUM-గచ్చిబౌలి 3.50PM
ఎస్2 సినిమాస్ - మల్లాపూర్ 3.00PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.10PM
CCPL - మల్కాజ్‌గిరి 4.00PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00PM
DSL ఎ/సి - ఉప్పల్ 11.15PM
టివోలి - సికింద్రాబాద్ 10.00,4.10,10.50
మంత్రామాల్ -అత్తాపూర్ 3.55PM
సుధ ఎ/సి - శాలిబండ 7.20PM
ఎఎంఆర్ - మౌలాలి 3.45PM
ఎఎంబి - గచ్చిబౌలి 12.30,10.15
ప్లాటినమ్ - గచ్చిబౌలి 3.00PM

నేడే బ్రహ్మాండమైన విడుదల

PVR పివిఆర్ సినిమాస్ ఎ/సి - ఎర్రమంజిల్ 1.30PM
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ఐకాన్ - హైటెక్ సిటీ
పీవిఆర్ - మూసారంబాగ్
సినీ స్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
పివిఆర్ - కొంపల్లి
గలేలియా - పంజాగుట్ట
ఐనాక్స్ - బంజారాహిల్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరంమాల్ - కూకట్‌పల్లి
CCPL - మల్కాజ్‌గిరి
యస్2 ఎ/సి - వరంగల్
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
వెంకటేశ్వర - తూప్రాన్
సూర్యకళాకుంబిర్ - మహబూబాబాద్
శ్రీనివాస - నర్సాపూర్
వెంకటేశ్వర - తొర్రూర్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
శ్రీనివాస ఎ/సి - కడ్డల్
KY FILMS THRO PRK FILMS - 9154578901

RECORD BREAKING BLOCKBUSTER 3వ వారం

సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి
తారకరామ ఎ/సి - కాచిగూడ
వైజయంతి ఎ/సి - నాచారం
BR హైటెక్ - మాదాపూర్
శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
సంగీత - ఆర్.సి.పురం
ఈశ్వర్ - అత్తాపూర్
శివశక్తి ఎ/సి - కాప్రా
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
మహాలక్ష్మి 70 - కొత్తపేట్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్
సుష్మ 70 - వనస్థలిపురం
ఏషియన్ కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని - దిల్‌సుఖ్‌నగర్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
శ్రీరాములు 70 - మూసాపేట్
సాయిరంగ - మియాపూర్
భుజంగ 70 - జీడిమెట్ల
ఏషియన్ స్వప్న - కాటేదాన్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సర్దకి 70 ఎ/సి - అల్వాల్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
సాయిపూజ 70 - సూరారం
యాదగిరి - సంతోష్‌నగర్
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
శ్రీకృష్ణ 70 - అలియాబాద్
గణేష్ 70 - శంషాబాద్
హిందీ వర్షన్ :
రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్
కుమార్ 70 ఎ/సి - కాచిగూడ
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
సుధ ఎ/సి - శాలిబండ
ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ
ప్రసాద్ ఎ/సి - ఎన్టీఆర్‌గార్డెన్స్
ఐకాన్ ఎ/సి - మాదాపూర్
ATRIUM మాల్ -గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
పీవిఆర్ - మూసారంబాగ్
పీవిఆర్ - ఎర్రమంజిల్
గలేరియా - పంజాగుట్ట
ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి
సినీప్లానెట్ - కొంపల్లి
సినీ స్క్వేర్ - ఉప్పల్
ఎం.జె.ఆర్ - నారపల్లి
జెపి ఎ/సి - చందానగర్
ఎఎఎ - అమీర్‌పేట్
ఎఎంబి - గచ్చిబౌలి
లూలూ మాల్ - కూకట్‌పల్లి
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
ప్రెస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి
ఐనాక్స్ - బంజారాహిల్స్
సటరాజ్ - నిజామాబాద్ (హిందీ)
పీవిఆర్ - ఆర్.కె - బంజారాహిల్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట
పీవిఆర్ - ఎర్రమంజిల్
పీవిఆర్ - మూసారంబాగ్
ప్రెస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్ సిటీ
ATRIUM మాల్ -గచ్చిబౌలి
పీవిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్
లూలూ మాల్ - కూకట్‌పల్లి
CCPL - మల్కాజ్‌గిరి
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
ఐనాక్స్ - బంజారాహిల్స్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ
అశోక ఎ/సి - వై.జంక్షన్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీసరసింహా - మియాపూర్
ఎఎంఆర్ - మౌలాలి
ప్లాటినమ్ - అమీర్‌పేట్
ఎఎంబి - గచ్చిబౌలి
జిపిఆర్ - కూకట్‌పల్లి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
ఏషియన్‌రాధిక - కాప్రా
సినీప్లానెట్ - కొంపల్లి
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
టివోలి - సికింద్రాబాద్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ - చింతల్
ప్లాటినమ్ - గచ్చిబౌలి
జెపి ఎ/సి - చందానగర్
వరంగల్ జిల్లా
రాధిక